క్లుప్తంగా

హుకుంపేట తహసీల్దార్‌గా రాజ్యలక్ష్మి



హుకుంపేట: హుకుంపేట మండల తహసీల్దార్‌గా బి.రాజ్యలక్ష్మి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈమె ఎన్నికల సమయంలో విజయనగరం జిల్లాలోని ఆర్డీవో కార్యాలయంలో ఏవోగా బదిలీపై వెళ్లిన విషయం తెలిసిందే. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆమె బదిలీపై హుకుంపేట తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తామన్నారు. ఇక్కడ తహసీల్దార్‌గా పనిచేసిన రవికుమార్‌ను గతంలో పనిచేసిన నర్సీపట్నానికి బదిలీ చేశారు.

ఆకట్టుకున్న కళాజాత

చింతూరు: వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శుక్రవారం చింతూరులో ఎంపీపీ పాఠశాలలో కళాజాత ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. రాజమండ్రికి చెందిన కళాకారులు వీధినాటిక, జానపద గీతాలు, హాస్యవల్లరి ద్వారా మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా వంటి వ్యాధుల పట్ల తగు జాగ్రత్తలు వహించాలని, వెంటనే వ్యాధి నిర్ధారణ చేసుకోవాలని సూచించారు.

ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం



అవగాహన కల్పిస్తున్న సీహెచ్‌వో, ఏఎన్‌ఎం తదితరులు

రాజవొమ్మంగి: మండలంలోని శరభవరం పంచాయతీ శరభవరం కాలనీలో వినియోగదారుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి కిముడు రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆయుష్మాన్ పథకంపై అవగాహన కార్యక్రమం జరిగింది. పథకం దరఖాస్తు, అర్హులు, వైద్య సేవలు తదితర విషయాలను వివరించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని కోరారు. లోవరాజు, రాజశేఖర్, దేవిశ్రీ, కృష్ణకుమారి, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

వరలక్ష్మికి ప్రత్యేక పూజలు



పవనగిరి క్షేత్రంలో అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

అడ్డతీగల: అడ్డతీగలలోని పవనగిరి క్షేత్రంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా ఇక్కడ కొలువైన వరలక్ష్మీ దేవి అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. శ్రీ గిరి దుర్గా భవాని ఆలయంలో వేంచేసిన వరలక్ష్మీ దేవి అమ్మవారికి పవనగిరి క్షేత్రం వ్యవస్థాపకులు తణుకు వెంకటరామయ్య, విజయలక్ష్మి దంపతులు మహిళా భక్తులచే పూజాధికాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారిని అనేక రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి విశేష అర్చన గావించారు. పూజాధికాలు అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు.

బుద్ధదేవ్‌కు నివాళి

పాడేరు: పట్టణంలోని పార్టీ కార్యాలయంలో పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య సంతాప కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. భట్టాచార్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. పార్టీకు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి, దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. నాయకులు అప్పలనర్స, బాల్‌దేవ్, ధర్మన్నపడాల్, జీవన్, కార్తీక్, చిన్నారావు, వరహాలబాబు, తదితరులు పాల్గొన్నారు.

పిచ్చికుక్క స్వైర విహారం: ముగ్గురికి గాయాలు

వై.రామవరం: వై.రామవరంలో పిచ్చికుక్క స్వైరవిహారం చేసి ముగ్గురు మహిళలపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. వై.రామవరంలో శుక్రవారం జరిగిన ఈ ఘటనలో వాల్మీకిపేటకు చెందిన గొర్లె సీతమ్మ , జంప జయశ్రీ , పొడుగు బుజ్జమ్మలను ఈ పిచ్చికుక్క దాడిలో తీవ్రంగా గాయపడ్డారు. ఆయా కుటుంబీకులు బాధితులను స్థానిక సీహెచ్‌సీలో చికిత్స అందించి వ్యాక్సిన్ వేయించారు. అధికారులు స్పందించి పిచ్చికుక్కల బెడద నుంచి రక్షించాలని బాధిత కుటుంబాలు, స్థానికులు కోరుతున్నారు.



దుంబ్రిగుడలో థింసా నృత్యం చేస్తున్న విద్యార్థులు



రంపచోడవరంలో పేదలకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేస్తున్న జానరత్నం తదితరులు



పెదబయలులో ఆదివాసీ జెండాను ఆవిష్కరిస్తున్న నేతలు



ఏకలవ్య పాఠశాలలో నృత్యం చేస్తున్న విద్యార్థులు



అడ్డతీగలలో మాట్లాడుతున్న నేతలు

అంబరాన్నంటిన ఆదివాసీల సంబరం

- ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు
- వాడవాడలా సేవా కార్యక్రమాలు



రాజవొమ్మంగిలో సందడిగా ఆదివాసీ దినోత్సవం



గూడెంకొత్తవీధిలో జరిగిన వేడుకలో పాల్గొన్న గిరిజన ఉద్యోగ, ఉపాధ్యాయ, గిరిజన సంఘాల నేతలు

అరకులోయ రూరల్: జిల్లా వ్యాప్తంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఆదివాసీ జెండాను ఆవిష్కరించారు. వాడవాడలా ర్యాలీలు నిర్వహించారు. పాఠశాలల్లో జరిగిన కార్యక్రమాల్లో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వివిధ సంఘాల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా ఆదివాసీ ఉద్యోగ, ఉపాధ్యాయ, గిరిజన తదితర సంఘాల ప్రతినిధులతో పాటు పలువురు ప్రముఖులు తదితరులు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ప్రాధాన్యతను వివరించారు. వారు మాట్లాడుతూ ఆదివాసీ ఐఖ్యత కోసం అందరూ కలిసికట్టుగా ఉండి ప్రజా సమస్యలు, గిరిజన హక్కుల సాధన, చట్టాల అమలుపై పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. అడవిపై ఆదివాసీలకే సర్వం హక్కులు ఉన్నపటికీ మన్యంలో గిరిజనేతరుల చేతిలో బందీలుగా ఉండాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. జీవో నెం–3 పునరుద్ధరించి, వాటిని చట్టబద్ధత కల్పించాలని గిరిజన హక్కులు, చట్టాలను పటిష్టంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంతంలో అన్ని ప్రభుత్వ శాఖల్లో గిరిజనులతోనే నూరుశాతం ఉపాధి కల్పించాలని, రాజ్యాంగం కల్పించిన 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు పర్చాలని డిమాండ్ చేశారు. గిరిజన చట్టం ప్రకారం ప్రతి గిరిజన కుటుంబానికి పోడు పట్టాలివ్వాలన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్, కొమరంభీం, గంటం దొర, మల్లుదొర, అల్లూరి సీతారామరాజు వంటి గిరిజన పోరాటయోధులను స్మరిస్తు వక్తలు ప్రసంగించారు. హక్కుల సాధనకు ఐక్యంగా కలసి పోరాడదామని పిలుపునిచ్చారు. ఆదివాసీ సమస్యలు సత్వరం పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

అరకులోయలో జరిగిన కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు సాంబ, బుజ్జిబాబు, సంపత్, మహదేవ్, మగ్గన్న తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట: మండలంలోని కామయ్యపేటలో స్వాతంత్ర్య సమరయోధు మల్లి కామయ్య విగ్రహానికి పూలమాలలు వేశి నివాళులర్పించారు. ములియపుట్టు పంచాయతీ దొరపేటలో సీఐ సన్యాసినాయుడు ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ చేశారు.

ముంచంగిపుట్టు: మండలంలోని ఏకలవ్య మోడల్ రెసిడిన్సియల్ పాఠశాలలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపాల్ కేశవరావు, అధ్యాపకులు ఈశ్వరమ్మ, ఏకలవ్య పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దుంబ్రిగుడ: మండలంలోని జరిగిన వేడుకల్లో భాగంగా గుంటసీమలో ఎస్ఐ సంతోష్‌కుమార్ యువతకు వాలీబాల్ కిట్‌లు పంపిణీ చేశారు. హెచ్ఎం సంజీవరావు, టీచర్ల తదితరులు పాల్గొన్నారు.

పెదబయలు: మండలంలో జరిగిన వేడుకలో గిరిజన సంఘాల నేతలు పాంగి పాల్గుణ, సన్నిబాబు, రామారావు, బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూరు: మండలంలోని జరిగిన వేడుకలో సర్పంచ్ పీటా సింహాచలం, హెచ్ఎంలు బి.మూర్తి, బాలమురళీకృష్ణ, ఎస్ఐ రామకృష్ణ నేతలు సూరిబాబు, చిన్నారావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జి.మాడుగుల: మండలంలోని జరిగిన వేడుకలో హెచ్ఎం సుభద్రమ్మ, నాయకులు మహేష్, భాస్కరరావు, రమేష్‌నాయుడు, చిట్టిబాబు, బాలయ్యదొర, తదితరులు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: మండలంలోని జరిగిన వేడుకలో సీఐలు, అశోక్‌కుమార్, అప్పలనాయుడు, ఎస్ఐ అప్పలసూరి, ఏఓ మధుసూధన్‌రావు, మండల ఇంజినీరింగ్ అధికారి జ్యోతిబాబు, నాయకులు వెంకటరమణ, రామకృష్ణ, కామేశ్వరరావు, గణేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రంపచోడవరం: మండలంలోని జరిగిన వేడుకలో రంపచోడవరం జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ బాబు , సీఐ వెంకటేశ్వరరావు, ఎస్ఐ మోహన్‌కుమార్, న్యాయవాదులు ప్రకాష్, భగవాన్, శ్రీనివాస్, లెనోరా ఇంజనీరింగ్ కళాశాలలో చర్చ్ ఆఫ్ క్రైస్ట్ సంస్థ కరస్పాండెంట్ డాక్టర్ బి జాన్‌రత్నం ఆధ్వర్యంలో చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు.

గంగవరం: మండలంలోని జరిగిన వేడుకలో సర్పంచ్ కె.అక్కమ్మ, ప్రిన్సిపాల్ కె.కృష్ణ, ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఏ.బేబీరత్నం, వైస్ ఎంపీపీ గంగాదేవి, మాజీ ఎంపీపీ ప్రభ, మాజీ ఎంపీటీసీ బుల్లియమ్మ, మాజీ కో–ఆప్షన్ సభ్యులు అర్జున, చిన్నారావు, డిప్యూటీ తహసీల్దార్లు వీరభద్రరావు, రాంబాబు, ఎంఆర్ఐ జిలానీ, మండల పరిషత్ పర్యవేక్షకులు సిద్దేశ్వరరావు, హెచ్ఎంలు సత్యనారాయణ, రామకృష్ణ, నాయకులు వెంకటేశ్వర్లు దొర, పోతురాజు దొర, సిద్దూ పాల్గొన్నారు.

అడ్డతీగల: మండలంలోని జరిగిన వేడుకలో తహసీల్దార్ పి.నాగమణి, ఎంపీడీవో కె.రంగారావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎటపాక: మండలంలోని జరిగిన వేడుకలో ఎంపీపీ కాక కామేశ్వరి, సర్పంచ్ వెంకటేశ్వర్లు, డాక్టర్ విష్ణుప్రియ, ఏపీవో రాఘవయ్య, నాయకులు వెంకటరమణ, కుంజా శ్రీను, రాజు నరేంద్ర పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: మండలంలోని జరిగిన వేడుకలో ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యురాలు జ్యోతి, నాయకులు రామారావు, బాలకృష్ణ, సూరిబాబు, అచ్చారావు, కృష్ణ, నరేష్, శ్రీనివాస్, పైడిమల్లు, అప్పారావు, సూరిబాబు, శివ తదితరులు పాల్గొన్నారు.

వై.రామవరం: మండలంలోని జరిగిన వేడుకలో ఎంపీడీవో బాపన్నదొర, ఎంఈవో తాతబ్బాయిదొర, తహసీల్దార్ నాగరాజు, డీటీ కె.సుధాకరరావు, ఆర్ఐ తాతారెడ్డి, పంచాయతీ కార్యదర్శి మధుసూధనరాజు, ఎస్ఐ సంతోషకుమార్ నాయకులు లింగారెడ్డి, రమణారెడ్డి, శ్రీకాంత్, సూరిబాబు, లక్ష్మణరావు, బాలురెడ్డి, రాజబాబు, లక్ష్మణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కూనవరం: మండలంలోని జరిగిన వేడుకలో అనిల్, వెంకటేశ్వర్లు, రంగమ్మ, విజయ, పార్వతి, రామయ్య, అప్పారావు, సత్యనారాయణ, రవితేజ, కన్నారావు, అప్పారావు, అనిల్ పాల్గొన్నారు.



దుంబ్రిగుడలో గిడుగులతో ర్యాలీ చేస్తున్న గిరిజనులు



చీపురుగొంది పాఠశాలలో విద్యార్థుల వేషధారణ



దొరపేటలో గిరిజనులకు దుస్తులు పంపిణీ చేస్తున్న సీఐ నాయుడు



అరకులోయలో ర్యాలీ చేస్తున్న ప్రజా సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు



బిర్సా ముండా వేషధారణలో విద్యార్థి



రాజేంద్రపాలెంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఆదివాసీ నేతలు, టీచర్లు



జి.మాడుగులలో ఆదివాసీ దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు



ఎటపాకలో మొక్కలు నాటుతున్న ఎంపీపీ కామేశ్వరి తదితరులు



వై.రామవరంలో పతాకాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు, విద్యార్థులు



గంగవరంలోని కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ అక్కమ్మ, ఎంపీపీ కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ బేబీరత్నం, వైస్ఎంపీపీ గంగాదేవి ఆదివాసీ నాయకులు

వ్యసనాలకు దూరంగా ఉండాలి



గడుగుపల్లి యువతకు వాలీబాల్ కిట్లు అందజేస్తున్న ఎస్ఐ మనోజ్‌కుమార్



వాకపల్లిలో వాలీబాల్, నెట్‌లను అందజేస్తున్న ఎస్ఐ శ్రీనివాస్



గుంటసీమలో వాలీబాల్ కిట్‌లను అందజేస్తున్న ఎస్ఐ సంతోష్‌కుమార్

పెదబయలు: కిముడుపల్లి పంచాయతీ గడుగుపల్లిలో ఎస్ఐ పులి మనోజ్‌కుమార్ శుక్రవారం పర్యటించారు. ఆయన గ్రామస్తులతో మాట్లాడి గంజాయి రవాణా, సాగు చట్టరీత్యా నేరమని తదితర పనులకు దూరంగా ఉండాలని సూచించారు. యువత వ్యసనాలకు దూరంగా ఉండా లన్నారు. యువతకు వాలీబాల్ కిట్లు, చిన్నారులకు మిఠాయిలు పంచిపెట్టారు. అదనపు ఎస్ఐ జి.కుమార్ బాబు, సర్పంచ్ శోభారాణి పాల్గొన్నారు.

జి.మాడుగుల: మండలంలో నుర్మతి పంచాయతీ వాకపల్లి గ్రామాన్ని ఎస్ఐ శ్రీనివాస్ శుక్రవారం సందర్శించారు. ఆయన మాట్లాడుతూ గిరిజన యువత చెడు మార్గాలు వీడి చదువు, క్రీడలు పట్ల దృష్టితో ఉన్నతస్థానాలకు రాణించాలన్నారు. స్థానిక క్రీడాకారులకు వాలీబాల్స్, నెట్‌లను అందజేశారు.

పోస్టల్ సేవలపై అవగాహన



గిరిజనులకు అవగాహన కల్పిస్తున్న తపాలా సిబ్బంది

దుంబ్రిగుడ: మండలంలోని అరకు సంత బయలు వారపు సంతలో శుక్రవారం తపాలా శాఖ బీపీఎం సునీల్ ఆధ్వర్యంలో పోస్టల్ శాఖ అందిస్తున్న పొదుపు, బీమా తదితర పథకాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తపాలా శాఖ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బీపీఎంలు హారిక, ఉమదేశి, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

శ్రమదానంతో కర్రల వంతెన ఏర్పాటు



తార్లగుడలో సమీపంలో కర్రల వంతెన ఏర్పాటు చేస్తున్న గ్రామస్తులు

ముంచంగిపుట్టు: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలోని వనగుమ్మ పంచాయతీ తార్లగుడ గ్రామ సమీపంలో మట్టిరోడ్డు కోతకు గురైయింది. శుక్రవారం గ్రామస్తులు కర్రలు.వెదురుతో తాత్కాలికంగా ప్రజలు రాకపోకల నిమిత్తం కర్రల వంతెన నిర్మించుకున్నారు. అధికారులు స్పందించి నిధులు మంజూరు చేసి వంతెన నిర్మించాలని తార్లగుడ గ్రామస్తులు కోరుతున్నారు.

66 మందికి వైద్య పరీక్షలు



ఆరోగ్య పరీక్షలు చేస్తున్న వైద్యులు, సిబ్బంది

రాజవొమ్మంగి: వాతంగి గ్రామంలో శుక్రవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. శిబిరంలో 66 మంది రోగులను పరీక్షించి తగిన చికిత్స అందజేసినట్టు వైద్యాధికారి డాక్టర్ యామిని ప్రియ తెలిపారు. బీపీ, సుగర్ సమస్యలు ఉన్న వారికి పరీక్ష చేసి అవసరమైన మందులు ఇచ్చామన్నారు. గర్భిణులు, బాలింతలను పరీక్షించి ఆరోగ్య భద్రతపై సూచనలిచ్చినట్టు చెప్పారు. డీఈఓ శ్రీనివాస్, ఎంఎల్‌హెచ్‌పీ లక్ష్మి, హెల్త్‌అసిస్టెంట్ శామ్యూల్, ఏఎన్‌ఎం లీలావతి, ఆశ కార్యకర్త చంద్రకళ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

కొయ్యూరు: మండల కేంద్రంలోని బీజేపీ మండల అధ్యక్షుడు ఎం.అప్పలరాజు అధ్యక్షతన మండల కార్యవర్గ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ అసెంబ్లీ కన్వీనర్ కూడా కృష్ణారావు మాట్లాడుతూ ప్రజా సమస్యలను తెలుసుకొని, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. నాయకులు ఉమామహేశ్వరరావు, శ్రీనివాస్, చంద్రరావు పాల్గొన్నారు.

బాల్య వివాహాలతో అనర్థాలు



హుకుంపేటలో మాట్లాడుతున్న సీఐ నాయుడు



కొయ్యూరులో సమావేశంలో సీడీపీవో విజయకుమారి తదితరులు

హుకుంపేట: మండల కేంద్రంలోని ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీవో బాలచంద్రమణి దేవి ఆధ్వర్యంలో మహిళ పోలీసులు, ఐసీడీఎస్ సిబ్బందితో సీఐ సన్యాసినాయుడు మండల కమిటీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమన్నారు. ఆర్ఐ సీతమ్మ, ఈవోపీఆర్డీ అశోక్ పాల్గొన్నారు.

కొయ్యూరు: మండల కేంద్రంలోని ఐసీడీఎస్ కార్యాలయంలో ఎస్ఐ రామకృష్ణ, ఎంఈవో ఎల్. రాంబాబు, ఇన్‌చార్జి తహసీల్దార్ సీతారామ్‌లతో శుక్రవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీడీపీవో విజయకుమారి మాట్లాడుతూ అన్ని శాఖల అధికారుల సమన్వయంతో బాల్య వివాహాల నిరోధానికి కృషి చేయాలన్నారు.బాల్య వివాహాలతో జరిగే అనార్థలను వివరించారు. వెలుగు సీసీ హెచ్ఎం డీటీడీ, సూపర్‌వైజర్ సునీత తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు



విద్యార్థులకు స్టేషనరీ ఇస్తున్న ఎస్ఐ లోకేష్‌కుమార్

కొయ్యూరు: మండలంలోని బూదరాళ్ల పంచాయతీ ముకుడుపల్లిలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మంప ఎస్ఐ లోకేష్‌కుమార్ శుక్రవారం పరివర్తన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చన్నారు. విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, స్టేషనరీ సామగ్రిని పంపిణీ చేశారు.

అంబేడ్కర్ విగ్రహంపై దాడి అమానుషం



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు లక్ష్మణ్‌కుమార్, నాయకులు

అరకులోయ రూరల్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేడ్కర్ విగ్రహంపై దాడి భారత రాజ్యాంగంపై దాడి చేసినట్లేనన్ని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు లక్ష్మణ్‌కుమార్ చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడలోని అంబేడ్కర్ విగ్రహంపై కూటమి నాయకులు దాడికి అమానుషమన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజలందలందరూ దేవుడిగా కొలిచే అంబేడ్కర్ విగ్రహాన్ని కూల్చివేసేందుకు కుట్రకు తెరలేపడం ప్రభుత్వం కుట్రనే అన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని లేని పక్షాన రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోమిస్తామన్నారు. పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రాధిక, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు నర్సింగరావు, మండల ప్రధాన కార్యదర్శి రంజిత్‌కుమార్, నాయకులు శ్రీను, శెట్టి వెంకటరావు, గోపాల్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.